నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 21, జూన్ 2024 పేజీలు: 04



# ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘనత తగ్గుతోందా?

- చిన్నన్న ప్రభ వెలుగుతోందా..?
- లోక్‌సభ ఎన్నికల్లో అన్నీ తానై వ్యవహరించిన ఎమ్మెల్యే
- చిన్నన్నను, సీనియర్లను కలుపుకుపోకపోవడమే సమస్య
- ఎమ్మెల్యే సొంత మండలంలో బిజెపి ఆధిక్యం..
- ఎమ్మెల్యే ప్రకటించిన 50వేల మెజారిటీ నీటి మూట
- పాలనపై పట్టు బిగిస్తున్న చిన్నారెడ్డి..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘనత తగ్గుతోందా.? రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ప్రభ వెలుగుతోందా..? అనే చర్చ ఇటీవల అందరిలో సర్వత్రా నెలకొంది. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ప్రజాబలం తనకే మిగతా 2లో..





# నల్లబెల్లం, పట్టిక వాహనం సీజ్

2లో..

- వ్యక్తిపై కేసు నమోదు
- ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య వెల్లడి

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 20:

అక్రమంగా షిఫ్ట్ డిజైర్ ఫోర్ వీలర్ వాహనంపై బుడ్డతండా గ్రామానికి చెందిన నేనావత్ ఫకీర 50 కేజీల పట్టిక, 10 సంచులలో నల్ల బెల్లం తరలిస్తుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు రైడింగ్ చేస్తుండగా పట్టు పడడం జరిగిందని మిగతా 2లో..

## జాయింట్ సెక్రెటరీ సందర్శించినా..

# తీరు మారలేదు..





- ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులం తీరు
- అదే దుర్వాసన.. అదే కంపు..
- గురుకులం జాయింట్ సెక్రటరీ ఆదేశాలు బేఖాతర్..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 20:

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాయింట్ సెక్రెటరీ కంభంపాటి శారద బుధవారం అచ్చంపేట పట్టణంలో ఉన్న గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పరిసరాల పరిశుభ్రత విషయంలో గురువారం నాడు నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక సంఘటన స్థలానికి వెళ్లి చూడగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నది. అదే కంపు... అదే దుర్వాసన అన్న మిగతా 2లో..





## నల్లబెల్లం, పట్టిక తరలిస్తున్న వాహనం సీజ్

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీ కృష్ణయ్య తెలిపారు. అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ చౌరస్తా దగ్గర ఫోర్ వీలర్ తో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పట్టిక ను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని అదేవిధంగా వాహనం స్విచ్ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.



## బీటీ తారు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సీతంపేట ప్రజలు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, చింతకాని జూన్ 20:

సీతంపేట గ్రామ ప్రజల చిరకాల స్వప్నం అయినటు వంటి శ్రీ గజగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి గుడి నుండి తిమ్మినేనిపాలెం గ్రామం వరకు నిర్మించే బీటీ తారు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు.

## జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

మిర్యాలగూడ, (నేటి ఫోకస్న్యూస్)-జూన్ 20:

కాంగ్రెస్ మాజీ సి.యల్.పి నేత కుందూరు జానా రెడ్డిని వారి స్వగృహమునందు మరియాద పూర్వకంగా కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా ఉపాదక్ష్ రాలు గంగుల అంజలి యాదవ్.



# ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘనత తగ్గుతోందా?

(మొదటిపేజీ తరువాయి..)

ఉందని తాను ప్రచారం చేస్తే 50 వేల నుంచి 60 వేల వరకు మెజారిటీ వచ్చి తీరుతుందని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఈ ప్రకటనను నిజం చేసేందుకు ఎమ్మెల్యే సమన్వయానికి తిలోదకాలు ఇవ్వడంతో సొంత మండలమైన పెద్దమందడి మండలంలో రాజకీయ పరిశీలకులు సైతం ఊహించని రీతిలో అరకొరగా ఉన్న బిజెపి నాయకత్వం 750 పైచిలుకు ఓట్లను కాంగ్రెస్ కంటే అధికంగా తెచ్చుకుంది. సొంత మండలంలో ఓటింగ్ శాతాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెచ్చుకోకపోవడం పట్ల సొంత పార్టీ నేతల నుండి విమర్శలు చవిచూశారు. ఓ క్లిష్ట సమయంలో విజయం చేకూరాలనుకున్నప్పుడు భిన్న రకాల మనస్తత్వం కలిగిన నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోవడంతో పాటుగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చిన్నారెడ్డి తో సమన్వయం చేసుకోకపోవడమే వనపర్తి నియోజకవర్గంలో మేఘారెడ్డి సొంత మండలంలో మెజారిటీ తగ్గుదలకు కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సొంత మండలంలో, నియోజకవర్గంలో మెజారిటీ తగ్గుదలకు ఇంటి దొంగలే కారణమని మేఘారెడ్డి చేసిన విమర్శలు రాజకీయ వర్గాల్లో ఆయన పరిపక్వత రాజకీయ పరిణతికి అద్దం



పడుతున్నాయని, ఇంటి దొంగలంటే ఒక పార్టీలో ఉన్న నాయకులు ఎంత మంది ప్రజలకు, ఇతర పార్టీల నేతలకు ఓటు వేయమని కాంగ్రెస్ నాయకులు చెబుతారు.? కాంగ్రెస్సే ప్రాణపదంగా భావించే చిన్నారెడ్డి బిజెపికి ఓటేయమని ఎందుకు చెబుతారని కేవలం చిన్నారెడ్డిని కించపరిచేలా మేఘారెడ్డి వ్యవహార శైలి కొనసాగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### పాలనపై చిన్నన్న పట్టు..

ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో ఆదరణ పెరిగితే తన బలమని, ప్రజాదరణ తగ్గితే ఇంటి దొంగల పని అనే రీతిలో ఎమ్మెల్యే మాట్లాడుతుండడం చిన్నారెడ్డిని కించపరిచే ధోరణిలో విమర్శలు చేస్తున్నా ఆయన ఓర్పు, నేర్పు, సహనంతో ఉండటం వల్ల ప్రజల్లోనే కాకుండా రాజకీయ వర్గాల్లోనూ చిన్నారెడ్డి పై గౌరవ మర్యాదలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజినేపల్లి, మహబూబ్నగర్ బహిరంగ సభలతో పాటు కొత్తకోట కార్నర్ మీటింగ్, హైదరాబాద్ లో సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో చిన్నారెడ్డి కీర్తిని పతాక స్థాయికి ఎత్తితే ఇక్కడ స్థానిక నాయకులు మాత్రం చిన్నారెడ్డిని కించపరిచేలా పరోక్షంగా మాట్లాడడంతో చిన్నన్నకు రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతోంది. దీనికి తోడు అధికారులతో ఎలా వ్యవహరించాలో, ఎలా గౌరవించాలో, ఎలా హుకుం జారీ చేయాలో చిన్నారెడ్డికి తెలిసినంతగా వనపర్తి లో మరెవరికి తెలియదనేది అందరూ అంగీకరించిన సత్యం. ఫలితంగా అధికారుల్లోనూ చిన్నారెడ్డి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తున్నారు. దీంతో పాలనపై పట్టు బిగించి పరిపాలన గాడిలో పెడుతూ పెండింగ్ లో ఉన్న పనులన్నింటినీ పూర్తిచేసేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఒక ఉన్నతమైన వ్యక్తిని పదేపదే అనవసరంగా విమర్శిస్తే ప్రజాదరణ కోల్పోతామని నేటితరం పాలకులు తెలుసుకోవాలని రాజకీయ విశ్లేషకులు, విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు.

# జాయింట్ సెక్రటరీ సందర్శించినా.. తీరు మారలే..

(మొదటిపేజీ తరువాయి..)

విధంగా గురుకులం ఉండడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఇదేం గురుకులం బాబోయ్ అంటూ వేణు తిరిగి వెళ్ళిపోతున్నారు. రాష్ట్ర గురుకులం జాయింట్ సెక్రెటరీ వచ్చిన తీరు మారకపోవడం వెనుక సంబంధిత ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది... డార్మెంటలలో దుర్వాసనతో కంపు కొడుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. డార్మెంటి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు హాస్టల్లో వేయడానికి వినకడుగు వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నిర్రక్షకు



నీడలో గురుకుల హాస్టల్ ముందుకు వెళుతుండడంపై విద్యార్థులను హాస్టల్లో చేర్పించడానికి తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారని క్షేత్రస్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈనెల జూన్ ఫస్ట్ నుండి స్కూల్ ప్రారంభమైనప్పటికీ 640 మంది విద్యార్థులకు నేటికీ వందకు పైగా విద్యార్థుల సంఖ్య పెంచకపోవడం వెనుక ఉపాధ్యాయుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా యంత్రాంగం ఉన్నతాధికారులు గురుకుల హాస్టల్ పై ప్రత్యేక దృష్టి పెడితే హాస్టల్ రూపురేఖలైన మారుతాయో అన్న చిన్న ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. సంబంధిత ప్రిన్సిపాల్ గురుకులం రూపురేఖలు మార్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు కోరుతున్నారు.











## గార్లపాడు ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం

**మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్ బోనకల్లు ప్రతినిధి)-జూన్ 20:**

బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల గత 10 సంవత్సరాలుగా కొన్ని కారణాల వల్ల మూసివేయబడినది. అందువల్ల అక్కడ విద్యార్థులు ప్రక్కన ఉన్న గోవిందాపురం స్కూలుకి మూడు కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ పోతున్నారు. వేరే వాహనాలలో చాలా ఇబ్బందులు పడుకుంటూ పిల్లలు మరియు తల్లిదండ్రులు పంపిస్తున్నారు. అది గమనించిన అదే గ్రామానికి చెందిన గంధం వంశీ బహుజన్ సమాజ్ పార్టీ మదిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శ ది :20-05-2024 న ఖమ్మం జిల్లా కలెక్టర్కు అయినా గౌతమ్‌కి వినతి పత్రం అందించడం జరిగింది వెంటనే స్పందించి స్కూల్ కి రీఓపెనింగ్ చేయాలని అధికారులకు చెప్పడం జరిగింది. అదేవిధంగా గత కొన్ని రోజులు గా నుండి సిఆర్పి షేక్ మహబూబ్ పాషా మరియు గ్రామ ప్రజలు మరియు గ్రామ సెక్రెటరీ సహాయంతో పిల్లల్ని వారి తల్లిదండ్రులను కలిసి వారికి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సెక్టోరియల్ అధికారి రామకృష్ణ,రీ ఓపెనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి కే. వెంకటేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి లకావత్ రాజు,మండల నోడల్ అధికారి పుల్లయ్య,మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి,గ్రామ పంచాయతీ కార్యదర్శి కేనాగేశ్వరరావు, సిఆర్‌పి షేక్ మహబూబ్ పాషా, ఉపాధ్యాయులు బివెంకటేశ్వరరావు,వారు మాట్లాడుతూ మూసేసిన స్కూల్ ను రీఓపెనింగ్ చేపించిన గంధం వంశీని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దారెల్లి అరుణ, ఆశ వర్కర్ కనకపుడి అలివేలు, మోదుగు బెన్ని ,గంధం ఆనంద్, పంచాయతీ సెక్రెటరీ కే నాగేశ్వరరావు, జర్నలిస్ట్ రామచంద్ర రావు, కేతినేని పుల్లయ్య, కేతినేని నర్సారావు, దారెల్లి జయరాజు, కోటేశ్వరరావు, కార్తీక్, రాఘు, సిద్ధు, కమల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ యాదవ సంఘం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 20:**

మాజీ మంత్రివర్యులు ప్రజా బంధు జానరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి కేతేపల్లి జరంగీ వెంకట నరసయ్య యాదవ్, మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయినా నాగేశ్వర్ యాదవ్, బీ.సీ సంఘం నాయకులు సోమలింగం మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆశయాల కోసం పాటుపడుతా..

- జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం
- జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికపై అభినందనలు వెల్లువ
- రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి, విరహత్ అలీకి కృతజ్ఞతలు
- వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు రాష్ట్ర కార్యదర్శిగా గుండ్రాతి మధు గౌడ్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఆశల కోసం కృషి చేస్తానని, జర్నలిస్టుల ఐక్యత కోసం పాటుపడతానని జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ ఆధ్వర్యంలో తృతీయ మహాసభలు ఖమ్మంలో అట్ట హస్యంగా ప్రారంభమయ్యాయి. తృతీయ మహాసభల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ వర్కింగ్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు నాయకత్వంలో జర్నలిస్టులో ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన జర్నలిస్టులను గుర్తించిన యూనియన్ నాయకులు. వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న గుండ్రాతి మధు గౌడ్‌గా పనిచేస్తున్న మధు గౌడ్‌ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన గుండ్రాతి మధు గౌడ్ ను జర్నలిస్ట్ నాయకులు పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ ఏ సమస్య వచ్చిన వెంటంటూ ఉంటామని, పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రవేశపెట్టే ఏ పథకంలోనైనా ప్రతిఫలం అందించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసినందున యూనియన్ నాయకులు విరహత్ అలీ, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి మధు గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు జాతీయ కౌన్సిల్ మెంబర్ నోముల రవీందర్ రెడ్డి, ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రమేష్, సీనియర్ జర్నలిస్ట్ , మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్యాల బాలస్వామి, జిల్లా జర్నలిస్టు నాయకులు కొండన్న యాదవ్, నవీన్ గౌడ్,గంధం దినేష్, ఆంజనే యులు, యాకూబ్ తదితరులు అభినందనలు తెలిపారు.





# మృత్యుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**దామరచర్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 20:**

దామరచర్ల మండలం దుద్య తండా గ్రామానికి చెందిన ధనావత్ లాలు, తాళ్ళ వీరప్పగూడెం గ్రామానికి చెందిన కొనకంచి వెంకట్రావమ్మ మరియు దామరచర్ల గ్రామానికి చెందిన దామెర రామలింగమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. వారి కుటుంబాలను పరామర్శిం చిన గౌరవ మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు దామరచర్ల మండలం దుద్యా తండా గ్రామములో ధనావత్ లాలు వయస్సు 46సంవత్సరాలు నిన్న సాయంత్రం హటాత్తుగా వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. ఆదేవిధముగా తాళ్ళ వీరప్పగూడెం గ్రామానికి చెందిన కొనకంచి వెంకట్రావమ్మ వయస్సు 75 సంవత్సరాలు గత కొంతకాలముగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులయినారు. అలాగే దామరచర్ల గ్రామానికి చెందిన దామెర రామలింగమ్మ వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు.

స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న గౌరవ మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి వారి పార్థివదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల తమ ప్రగడా సంతపాన్ని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. వారి వెంట మిర్యాలగూడ ఏంచేస్తునావు ఏ.యమ్.సి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీటీసీలు సోము సైది రెడ్డి, బాల లక్ష్మీ సత్యనారాయణ, పడిగేపాటి పెద్ద కోటి రెడ్డి, వీర బాబు, కందుల నాగి రెడ్డి, లావూరి శ్రీను నాయక్, సచిన్ నాయక్, దస్రు నాయక్, అమ్రు నాయక్, ప్రకాష్ నాయక్, వాస్తు ఉషా నాయక్, రవి నాయక్, జాను నాయక్, లచ్చు నాయక్, కొనకంచి సత్యనారాయణ, కొనకంచి నర్సయ్య, నల్లబద్దీ సైదయ్య, శంకర్ నాయక్, కేతవాత్ రవి నాయక్ మరియు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.







# అభివృద్ధి ప్రధాత.. డిప్యూటీ సీఎం భట్టికి అడుగడుగునా జననీరాజనం

- గ్రామప్రజలు నాయకులు ఆడబిడ్డల పలకరింపులు, పూలమాలలు, టపాసుల మోతలతో వెల్లువెత్తిన అభిమానం..

**మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్ చింతకాని ప్రతినిధి)-జూన్ 20:**

అభివృద్దే అజెండాగా ప్రజల క్షేమమే పరమావధిగా దూసుకెళ్తున్న మధిర శాసనసభ్యుడు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖమంత్రి, విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క చింతకాని మండలం నాగులవంచ సీతంపేట తిమ్మినేనిపాలెం గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు.నాగులవంచ గ్రామంలో శ్రీకోదండ రాముని ఆలయాన్ని సందర్శించిన అనంతరం నాగులవంచ నుండి పొలంపల్లి గ్రామానికి 5 కోట్ల 50 లక్షల రూపాయల బీటీ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేశారు.అనంతరం నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం వయా



సీతంపేట గ్రామానికి సంభందించి 6 కోట్ల 75 లక్షల రూపాయల బి టి రోడ్లను శంకుస్థాపన చేశారు,తిమ్మినేనిపాలెం నుండి పొలంపల్లి వయా చిన్నమండవ గ్రామాలకు సిఆర్ఆర్ 2024-25 నిధుల నుండి 9 కోట్లవ్యయంతో నిర్మించే బిటి రోడ్ల నిర్మాణ శిలాఫలకానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖన్, మండల అధికారులు, ప్రతినిధులు, చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్క ర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నెబో యిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, ఆలస్యం బసవయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు, కంభం వీరభద్రం, వివిధఅనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పంచాయతీ, మరియు మండల గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పట్టుబడ్డ వాహనాల వేలంపాట

- ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.304,080 లక్షల ఆదాయం
- హాజరైన నాగర్ కర్నూల్ డిపిఈవో గాయత్రి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ జూన్ 20:**

అచ్చంపేట, అమ్రాబాద్, ఉప్పునుంతల మండల పరిధిలో గత నాలుగు నెలల కు సంబంధించిన పది వాహనాలను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా డిస్టిక్ ప్రొవిజనల్ ఎక్సైజ్ అధికారి గాయత్రి ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట నిర్వహించడం జరిగింది. అచ్చంపేట పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆరు ద్విచక్ర వాహనాలు, నాలుగు ఫోర్ వీలర్స్ వేలంపాట నిర్వహించగా వేలం పాటలు 54 మంది పాల్గొన్నరని అచ్చంపేట ఎక్సైజ్ సిఐ కృష్ణయ్య తెలిపారు. ఈ పట్టు పడ్డ వాహనాలు గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా, బెల్లం విక్రయాలు చేస్తున్న సందర్భంలో రెడ్ అండ్ గా పట్టుబట్టడం జరిగిందని సీఐ కృష్ణయ్య వివరించాడు. ఈరోజు ప్రభుత్వం వేలం పాట రూ. 32, 2500 నిర్వహించిన రేట్ కంటే రూ.62, 6580 అధికంగా పలకడంతో రూ.30,4080 ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని సీఐ తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సతీష్ తో పాటు సిబ్బంది, వేలంపాటలో పాల్గొన్న ప్రజలు పాల్గొన్నారు.







# స్వతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్య చిత్ర పటానికి డిప్యూటీ సీఎం నివాళి

**మాగి ముఖేష్, (నేటి ఫోకస్‌న్యూస్ చింతకాని ప్రతినిధి)-జూన్ 20:**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్య చిత్రపటానికి ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించినారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యం, మాజీ శాసన మండల సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, ఆలస్యం బసవయ్య, అనగాని మంగారావు గౌడ్, కంభం వీరభద్రం, నారగాని శ్రీనివాసరావు, ముత్తినేని వెంకటేశ్వరరావు, వెచ్చ మంగపతి రావు,కంభం వీరభద్రం, ఎంపీటీసీ కంభం సరోజిని, ఎల్లంపల్లి సతీష్, ఆలస్యం శంకర్, నెల్లూరు రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి సైదేశ్వర రావు, నెల్లూరు రమేష్, అంబటి వెంకటి, అంబటి సత్యనారాయణ, వివిధ గ్రామాల పాస్టర్లు ,గ్రామస్తులు గింజుపల్లి బాలకృష్ణ, బైరు వెంకటేశ్వర్లు, కందిమల్ల రవి,అనగాని ఎల్లయ్య ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కుటుంబ సభ్యులు అంబటి శరత్ బాబు, రాజేంద్రప్రసాద్, పద్మ పాల్గొన్నారు.

# హెూంగార్డుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

రాష్ట్రంలోని హెూంగార్డుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర హెూంగార్డుల సంఘం ఆధ్వర్యంలో చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి వారితో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో హెూంగార్డుల సంక్షేమాన్ని విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల వారికి మేలు చేకూరేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని హామీ ఇచ్చారు.

